## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



మల్కాజిగిరిలోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్లాపూర్: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక మండపాల వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండలంలో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది



మల్కాజిగిరి: మౌలాలిలోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్



కీసరలోని సిద్ధార్థనగర్ కాలనీలో వినాయకుడి వద్ద భక్తులకు అన్నదానం



కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో గణేశ్ మండపం వద్ద పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, స్థానికులు



ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో అన్నదానాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,ఏసీపీ చక్రపాణి



రామంతాపూర్‌లో గణేశ్ మండపంలో పూజలు చేసిన భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు



శామీర్‌పేట: మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌లోని ఇగ్నైట్ వింగ్స్, సాయి యూత్, శివయూత్, శివమండలియూత్, బీయేడ్స్‌యూత్ అసోసియేషన్ల వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు



జవహర్‌నగర్: బీజేఆర్‌నగర్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ పల్లపు రవి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్

# పేదలకు వరం సీఎం సహాయ నిధి



చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి



చెక్కును అందజేస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబరు 11:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్‌కు చెందిన బండి శేఖర్ గౌడ్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ.45 ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును బుధవారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు రాజిరెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా మేడ్చల్ పట్టణానికి చెందిన కందికట్ల చంద్రకళకు సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం మంజూరైంది. రూ.36వేల చెక్కును బుధవారం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి వారికి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేశ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు రాకేశ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్:** సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వార్డుకు చెందిన ఆవుల ఆంజనేయులుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.47.500 చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి,నాయకులు జంగారెడ్డి,సుధాకర్‌రెడ్డి, సంజీవ రెడ్డి,కిషన్ ముదిరాజ్,అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ 3వ వార్డులోని లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి

## ఎలక్ట్రానిక్స్‌తో అద్భుతాలు

**మేడ్చల్, సెప్టెంబరు 11:** ఎలక్ట్రానిక్స్ లేకుండా అద్భుతాలు లేవని వికాస్ రెడ్డి టెక్నోట్రాన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర బాబు అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎం సెట్‌లో ఎడ్జ్ ఏఐ అంశంపై నిర్వహించిన రెండు రోజుల వర్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో హార్డ్‌వేర్ డిజైన్‌లో పెద్ద ఎత్తున పరిశ్రమలు దేశానికి తరలి రానున్నాయన్నారు. ఎడ్జ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఆయా విషయాల్లో విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటే ఉత్తమ భవిష్యత్‌ను సొంతం చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, కో ఆర్డినేటర్ నాగరాజు నాయక్ పాల్గొన్నారు.





వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులు

## అంతర్జాతీయ నృత్య ప్రదర్శన పోటీల్లో ఎన్‌ఆర్‌ఈసీ విద్యార్థి ప్రతిభ

మేడ్చల్, సెప్టెంబరు 11: అంతర్జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన పోటీల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని పాల్గొని, ప్రతిభ చూపారు. కళాశాలలో బీటెక్ తృతీయం సంవత్సరం చదువుతున్న యంకోజు లహరిక వారణాశిలో కాశీ విశ్వనాథదేవస్థానం ట్రస్టు అంతర్జాతీయ కర్ణాటక సంగీతకారులు మరియున్నృత్యకారుల సహకారంతో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. నృత్య ప్రదర్శన పోటీల్లో భరత నాట్యాన్ని ప్రదర్శించి, ఆహుతులను ఆకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలు హారికను నృత్య ప్రదర్శన ఎంపిక, బహుమతిని ప్రదానం చేశారు. అంతర్జాతీయ ప్రదర్శనలో ప్రతిభ చూపిన హారికను బుధవారం కళాశాలలో కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కల్గి ఉన్న విద్యార్థులను కళాశాల తరుపున ప్రోత్సహిస్తున్నామని కార్యదర్శి త్రిశూల్ రెడ్డి తెలిపారు.



నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన యంకోజు హారిక

## వరద బాధితులకు ఏబీఏపీ సభ్యులు అండ



**శామీర్‌పేట:** ఇటీవల ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని రాకాసితండాలో వరదలతో సర్వం కోల్పోయిన 80 కుటుంబాలకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ)జాతీయ అధ్యక్షుడు కే.అయ్యప్పదాస్ నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు.

## డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 11:** భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. బుధవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని జ్యోతినగర్‌లో సుమారు 14 లక్షలతో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవీన్, బీఆర్‌ఎస్ నాయకులు రాముయాదవ్, జ్యోతనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్, బీజేపీనాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పార్కుల్లో మౌలిక వసుతులు కల్పిస్తాం



మచ్చ బొల్లారం డివిజన్ వెంకన్న కాలనీలో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్, డీసీ శ్రీనివాస్ రెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 11:** పార్కులలో మౌలిక వసతులు కల్పిస్తామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం వెంకన్న కాలనీలోని పార్కులో రూ.80లక్షలతో అభివృద్ధిపనులకు కార్పొరేటర్, డీసీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ రవళి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బలవంతరెడ్డి, అశోక్‌రెడ్డి, సందీప్, శశిధర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రవీందర్, నరేష్‌రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణరెడ్డి, భవాని, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులివ్వాలని సీఎంకు వినతి



**మేడ్చల్, సెప్టెంబరు 11:** మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం కలిసి కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ నేతలు వజ్రేశ్ యాదవ్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్దన్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జ్ఞాపికను సీఎంకు అందజేసి, పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## వైద్య సంస్థల నిర్వాహకులు నియంత్రణ ప్రమాణాలు పాటించాలి





కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి

**మేడ్చల్, సెప్టెంబరు 11:** వైద్య సంస్థలు, రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వాహకులు చట్టపరమైన నియంత్రణ ప్రమాణాలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రఘునాథ స్వామి సూచించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ వైద్య కళాశాలలో బుధవారం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్, పీసీపీఎన్‌డీటీ, ఎంటీపీ, సరోగసి తదితర చట్టాలతో పాటు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని వైద్య సంస్థలు, రోగ నిర్ధారక కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యపరమైన చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలంటే అవగాహన అవసరమన్నారు. చట్టాల ప్రకారం వైద్య సంస్థలు ఎలా పని చేయాలని, ఉల్లంఘిస్తే చట్ట పరం గా ఎదురయ్యే పరిణామాలపై తెలుసుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ విధానాలను ప్రామాణీకరించడానికి, సంరక్షణ, సేవల్లో నాణ్యతకు ఆడిట్‌లు, తనిఖీలు అవసరమని తెలిపారు. వైద్య సంబంధిత సంస్థల నిర్వాహకులు చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. చట్టాలపై ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు ఆయన సూచించారు.

## యాచకురాలు మృతి

**పీర్జాదిగూడ:** చికిత్స పొందుతూ యాచకురాలు మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... నారపల్లి గాయిత్రీనగర్‌లో కొన్నాళ్ల నుంచి భిక్షాటన చేస్తూ స్థానికంగా ఉంటుంది. ఈనెల 8న హనుమాన్ ఆలయ సమీపంలో భిక్షాటన చేస్తూ కిందపడి పోగా స్థానికులు వెంటనే చికిత్స కోసం 108 సహాయంతో గాంధీ దవాఖానకు తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతురాలి పేరు మేరిమాత, సుమారు 50సంవత్సరాల ఉంటుందని పసుపు కలర్ టీషర్టు, తెల్లటి టవల్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు మేడిపల్లి పోలీసులను సంప్రదించాలని కోరారు.

## బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన 'మంద'



బోడుప్పల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను బుధవారం కలిసి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, నాయకులు కృష్ణ, రమేశ్‌పాల్గొన్నారు.

–బోడుప్పల్, సెప్టెంబర్11

## బోరు మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందిస్తున్న కాలనీవాసులు

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 11 :** వినాయకనగర్ డివిజన్ పరిధి హిల్‌కాలనీలోని శ్మశానవాటికలో బోరుకు మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని వివిధ కాలనీ వాసులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈకార్యక్రమంలో రమేశ్, లక్ష్మీనారాయణ, నరసింహ, అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సురేష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు మతసామరస్యానికి ప్రతీక



అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశంలో డీసీపీ కోటిరెడ్డి

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 11:** మతసామరస్యానికి పండగలు ప్రతీకఅని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో వినాయక నిమజ్జనం, మిలద్ ఉల్ నబీ పండుగల సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ పండుగలను సోదరభావంతో నిర్వహించుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు భక్తులు పోలీసులతో సహకరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ రాములు, ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, లక్ష్మణ్, మల్లికార్జున్ గౌడ్, శ్రీనివాస్, గోపి, శ్రీనివాస్‌రావు, ఉదయ్, మహేష్‌రాజ్, ఆనంద్, రషీద్‌ఖాన్, రహమత్‌ఖాన్, ఇషాక్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

## పట్టణ అధ్యక్షుడిగా సుధాకర్‌చారి

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 11:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షుడిగా పిన్నోజు సుధాకర్‌చారి నియామకమయ్యా డు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో జవహర్‌నగర్ అధ్యక్షుడిగా పిన్నోజు సుధాకర్‌చారికి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారి ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు సోమయ్య గౌడ్, జలందర్, భాస్కర్, కార్యదర్శులు మహేష్, అశోక్, సంతోష్, కాశీం, రవి, సాయి, గౌరవ అధ్యక్షుడు ఆనందాస్ ప్రకాశ్, కార్పొరేటర్ మేక లలితాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్‌పేట,సెప్టెబరు11:**వ్యక్తిమృతదేహం లభ్యమైన ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడీమలక్‌పేట గ్రామంలో జరిగింది. శామీర్‌పేట మండలం మలక్‌పేట గ్రామానికి చెందిన మారి నర్సింహ (34)రోజువారీ కూలి. మంగళవారం ఇంట్లో నుంచి బయల్దేరి, ఇంటికి తిరిగి రాలే దు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికారు. అయినా ఫలితం లేకుండా పోయింది. కుడి చెరువు వద్ద ఉన్న బావిలో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. బావిలోకి దిగి చూడగా నడుముకు తాడుకట్టి నీటి మునిగి ఉన్నాడు. జీనోమ్ వ్యాలీ పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని, మృతదేహాన్ని వెలికి తీయగా మారి నర్సింహగా గుర్తించారు. హత్య చేసి ఉండవచ్చనే అనుమా నాన్ని నర్సింహకుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న ట్టు పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు పలువురికి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**శామీర్‌పేట, సెప్టెంబర్ 11:** పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..జీడిమెట్లకు చెందిన 13 మంది వినాయక నిమజ్జనాల కోసం శామీర్‌పేట చెరువు వద్దకు వచ్చారు. నిమజ్జనం పూర్తి చేసుకున్న తర్వాత వీరిలో ఒకరి జన్మదిన వేడుకల్లో భాగంగా మూడుచింతలపల్లి మండలం ఉషార్‌పల్లి గ్రామ పరిధిలో ఒక ఫామ్ హౌస్‌ను అద్దెకు తీసుకున్నారు. జన్మదిన వేడుకలు పేరుతో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 13 మందితో పాటు రూ.4 లక్షల 30 వేలు, 13 సెల్ ఫోన్లు, 4 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ఘట్‌కేసర్,సెప్టెంబర్11: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని మైసమ్మ గుట్టలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు మండల ప్రత్యేక అధికారి సాంబశివరావు,ఎంపీడీఓ గీత,వార్డెన్ జ్యోతి దుప్పట్లు,బెడ్‌షీట్లను పంపిణీ చేశారు.

## వృద్ధురాలు అదృశ్యం



లక్ష్మమ్మ (ఫైల్)

**పీర్జాదిగూడ, సెప్టెంబర్ 11:** ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.... బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి ఇందిరానగర్‌కాలనీలో నివాసం ఉంటున్న గుర్రాల లక్ష్మమ్మ (65) ఇంట్లోనే ఉంటుంది. గత కొన్ని రోజుల నుంచి మానసిక స్థితి సరిగా లేదు. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మేడ్చల్ పట్టణంలోని కేఎల్‌ఆర్ వెంచర్ ఫేజ్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కోలాటం ఆడుతున్న యువతులు, మహిళలు



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం 7వ వార్డు బ్రహ్మయ్య కాలనీలో మధుగౌడ్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నేత గూడూరు ఆంజనేయులుగౌడ్(అంజన్న)



రామంతాపూర్: చిలుకానగర్‌లోని గణేశ్ మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్